# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 266 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం నవంబర్ 5-11 -2024 | వెల : .రూ. 5.00






## జార్ఖండ్ లో హోరెత్తిన ప్రచారం

- ఆదివాసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- లాక్కున్న భూములను తిరిగి ఇచ్చే బాధ్యత మాదే
- పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- జార్ఖండ్‌ను వ్యతిరేకించిన ఆర్జెడితో జెంఎంఎం పొత్తు
- ఇక రాష్ట్రంలో అధికారం తమదే అన్న మోడీ
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని

**రాంచీ,**
ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం హోరెత్తుతోంది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం

-మిగతా 2 లో



## ఏడాదికి ఇక మిగిలింది 35 రోజులే

- ప్రజాపాలనలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి
- రాహుల్ సమాధానం చెప్పాలన్న కెటిఆర్
- ట్విట్టర్ వేదికగా ప్రశ్నల సంధింపు

**నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)హైదరాబాద్,**
అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. వంద రోజుల్లో ప్రతి గ్యారెంటీ నెరవేరుతందని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్

-మిగతా 2 లో

## ఒక్కో జిల్లాకు ఒక్కో ఐఏఎస్



- ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం
- కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలంటూ ఆదేశాలు

**నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)హైదరాబాద్**
రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలం టూ ఉన్నతాధి కారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై సోమవారం ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. కొనుగోళ్ల కు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక్కో ఐఏఎస్‌ను ప్రత్యేకాధికారిగా నియమించా రు. ఈ మేరకు ముఖ్య మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

-మిగతా 2 లో



## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

- అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)ఖమ్మం,**
ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే

-మిగతా 2 లో



## మహారాష్ట్రలో మొదలైన ఎన్నికల వేడి

### గెలుపే లక్ష్యం ప్రచారాలు

**మహారాష్ట్ర**
మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. పలు పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ విషయమై మరాఠా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న మనోజ్ జరాంగే పాటిల్

-మిగతా 2 లో



## మూడేళ్ల చిన్నారిని రేప్ చేస్తే.. కులం గురించి మాటలా

- ఇంతవరకు నిందితులను ఎందుకు పట్టుకోలేదు
- క్రిమినల్స్‌ను వెనకేసుకొచ్చేలా ఐపిఎస్‌ల తీరు
- ధైర్యం లేని వారు పోలీసులుగా ఉండతగదు
- పోలీసులు కఠినంగా లేకుంటే క్రిమినల్స్ రెచ్చిపోరా
- నేను హోంమంత్రినైతే పరిస్థితి మరోలా ఉంటుంది
- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సంచనల వ్యాఖ్యలు

**నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) కాకినాడ**
రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఏమాత్రం బాగోలేదని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. లైంగికదాడికి తెగబడే వారికి కఠిన చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై సీఎం చంద్రబాబు, నేను ప్రత్యేక దృష్టిసారించాం. అయినప్పటికీ కొందరు పోలీసులు

-మిగతా 2 లో




## 8న యాదాద్రిలో సీఎం రేవంత్ పూజలు

- అదేరోజు మూసీ పరివాహకంలో పాదయాత్ర

**హైదరాబాద్,**
ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది. భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం

-మిగతా 2 లో

## నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు



- ట్రంప్, కమలా హారిస్ మధ్య పోటాపోటీ
- గెలుపోటములపై స్వల్ప తేడా అంటున్న విశ్లేషకులు
- న్యూయార్క్ రాష్ట్రంలో బెంగాలీలోనూ బ్యాలెట్

**నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) న్యూయార్క్,**
ఇప్పుడు అందరి దృష్టి అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. నవంబర్ 5న అంటే మంగళవారమే ఓటింగ్ జరుగగనుంది. అధ్యక్ష ఎన్నికలు తుది దశకు చేరుకోగానే ఇప్పుడు అందరి దృష్టి స్వింగ్ స్టేట్స్ పైనే ఉన్నాయి. అమెరికా ఎన్నికల ఫలితాలను

-మిగతా 2 లో






## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

- లోతైన లోయలోపడ్డ బస్సు
- 36 మంది ప్రయాణికులు మృతి

**నైనిటాల్,**
ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఓవర్‌లోడ్‌తో కూడిన బస్సు లోతైన లోయలో పడడంతో 36 మంది ప్రయాణికులు

-మిగతా 2 లో

# జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం

(మొదటి తరువాయి)

కొనసాగుతోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ చాయిబసలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఝార్ఖండ్‌లో కాంగ్రెస్, ఆర్జేడీ ఆదివాసీలపై అనాగరిక నేరాలకు పాల్పడ్డాయని ధ్వజమెత్తారు. ఆనాడు ఝార్ఖండ్ ఏర్పాటును ఆర్జేడీ వ్యతిరేకించిందన్న ప్రధాని.. ఇప్పుడు జేఎంఎం దాని ఒళ్లో కూర్చొందంటూ చురకలంటించారు. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకొని చరిత్ర లిఖిస్తామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.ఝార్ఖండ్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చొరబాటుదారులను అడ్డుకొనేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అక్రమంగా లాక్కున్న భూమిని తిరిగి ఆదివాసీ మహిళల పేర్లపై బదలాయించేలా చట్టాన్ని తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి ఓటు బ్యాంకుకు అప్పగించేందుకు చూస్తోందని, ఓటు బ్యాంకు కోసం ఝార్ఖండ్ జనాభా మార్చే విషయంలో జేఎంఎం-కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. పేదల కష్టాలను దగ్గర నుంచి చూశానన్న మోదీ.. అందుకే పదేళ్లలో పేదల కోసం పథకాలు అమలు చేస్తున్నామ న్నారు. ఈ పథకాల ఫలితంగానే పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం చాలా కాలంగా ఆదివాసీ సమాజాన్ని పేదరికంలోనే ఉంచాయని ఆక్షేపించారు. ఝార్ఖండ్‌లో పేదరిక నిర్మూలనకు భాజపా కట్టుబడి ఉందన్నారు. ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచు కుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళు ,, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార్ఖండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులకు జేఎంఎం-కాంగ్రెస్- ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం, కాంగ్రెస్ కూటమి స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

# మూడేళ్ల చిన్నారిని రేప్ చేస్తే.. కులం గురించి మాటలా

(మొదటి తరువాయి)

అలసత్వం వీడటం లేదు. నిజాయితీగా పనిచేయాలని చెబితే మీనమేషాలు లెక్కిస్తున్నారు. మూడేళ్ల చిన్నారిని రేప్ చేసి చంపేస్తే కులం గురించి మాట్లాడుతున్నారు. కొందరు ఐపీఎస్ అధికారులు క్రిమినల్స్‌ను వెనకేసుకుని వచ్చేలా వ్యవహరిస్తున్నారు. నేను హోం శాఖను తీసుకుంటే పరిస్థితి మరోలా ఉంటుంది. ధైర్యం లేనివారు పోలీసులుగా ఉండటం ఎందుకు అని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల జరుగుతున్న ఘటనలకు హోం మంత్రి అనిత బాధ్యత వహించాలని కోరారు. సంబంధిత మంత్రులు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. చలనం లేకుండా ఉంటే క్రిమినల్స్ రెచ్చిపోతారని చెప్పుకొచ్చారు. పరిస్థితి ఇలానే ఉంటే తానే హోంమంత్రి బాధ్యతలు తీసుకోవాల్సి వస్తోందని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపతున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలులో అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...అత్యాచార నిందితుల్ని పోలీసుల వేగంగా అరెస్టు చేయక పోవడంపై జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిఠాపురం పర్యటనలో ఉన్న ఆయన పోలీసుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉంబోవన్నారు. అత్యాచార నిందితుల్ని అరెస్టు చేయడానికి కులం ఎందుకు అడ్డం వస్తోందని ఆయన ప్రశ్నించారు. అత్యాచార ఘటనలకు హోంమంత్రి బాధ్యత తీసుకోవాలన్నారు. అదే తాను హోంమంత్రిగా బాధ్యతలు తీసుకుంటే పరిస్థితి వేరుగా ఉండేదన్నారు. జిల్లా అధికారులు, ఎస్పీలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారు. తాము ఎవరినీ వెనకేసుకు రావడం లేదని మీరు కూడా వెనుకేసుకురావొద్దని స్పష్టం చేశారు. మాది ప్రతీకార ప్రభుత్వం కాదని .. అలాగని చేతకాని ప్రభుత్వం కాదన్నారు. అక్కడ ఫార్మా పరిశ్రమతో వ్యర్థాలు, పిల్లలపై లైంగికదాడుల గురించి ప్రస్తావించారు. ఫార్మా పరిశ్రమ వ్యర్థాలతో మత్స్య సంపదకు జరుగుతున్న నష్టంపై పరిశీలిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. పిల్లలపై లైంగికదాడులు జరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. 'ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ లాగా వ్యవహరిస్తే పరిస్థితి అదుపులోకి వస్తుంది. డీజీపీ ఇంటిలెజెన్స్ అధికారులు బయటకు వస్తే ప్రజలు మమ్మల్ని తిడుతున్నారు. క్రిమినల్స్‌ను అరెస్టు చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదు. నాకు డిప్యూటీ సీఎం పదవి, ఎమ్మెల్యే పదవి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే. వసతి గృహాల్లో ఉండే అమ్మాయిలను కొందరు అధికారులు ఇబ్బంది పెడుతున్నారనే విషయం నా దృష్టికి వచ్చింది. ఎంతమంది కూటమి ఎమ్మెల్యేలు అక్కడికి వెళ్లారు. ఇసుకలో ఎంత వస్తుందని కొందరు ఎమ్మెల్యేలు అడుగుతున్నారు తప్ప ఇలాంటి వాటిపై దృష్టిసారించడం లేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. 'ఇసుక బ్లాక్ మార్కెట్ జరుగుతుంటే ఎదురు తిరగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అందరికీ తినడం అలవాటైపోయింది. దాన్ని మార్చడానికి సీఎం చంద్రబాబు, నేను ప్రయత్నిస్తున్నాం. మీ సొంత అవసరాలకు ఇసుక కావాలంటే బండి లేదా ట్రాక్టర్ తీసుకువచ్చి ఉచితంగా తీసుకువెళ్లండి. పిఠాపురం ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తాం. అందుకోసం 39.76 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఉన్నాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. శాంతిభద్రతలు చాలా కీలకమైనవని పవన్ కల్యాణ్ అన్నారు. సమాజంలో చిచ్చు పెట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భావ ప్రకటనా స్వేచ్ఛ అంటున్నారని విమర్శలు గుప్పించారు. పదే పదే మాతో చెప్పించుకోవద్దని పోలీసులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పుడు జరుగుతున్న తప్పిదాలన్ని గత ప్రభుత్వ వాసరత్వాలేనన్నారు. పవన్ కల్యాణ్ ఇదే సమావేశంలో ఇసుకతో పాటు ఇతర విషయాల్లో జరుగుతున్న అంశాలు, వస్తున్న ఆరోపణలపైనా స్పందించారు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా ఇప్పుడు జరిగితే సహించే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఒక్కో జిల్లాకు ఒక్కో ఐఏఎస్

(మొదటి తరువాయి)

ఆయా ప్రత్యేకాధికారు లు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సైతం సమర్థవంతం గా అమలు చేయించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్ల ప్రక్రియ పూర్త య్యేంతవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని వారికి సూచించారు. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే అక్కడికక్కడే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేకాధికారులుగా ఆదిలా బాద్‌కు కృష్ణ ఆదిత్య ,ఉమ్మడి కరీంనగర్‌కు ఆర్‌వీ కర్ణన్ , నిజామా బాద్‌కు డాక్టర్ ఏ.శరత్ ,మెదక్‌కు దాసరి హరిచందన, వరంగల్‌కు టి.వినయ కృష్ణారెడ్డి , ఖమ్మంకు కె.సురేంద్ర మోహన్ , నల్లగొండకు అనితా రామచంద్రన్ , మహబూబ్‌నగర్‌కు రవి , రంగారెడ్డికి డి.దివ్యలను నియమించారు.

## యాప్ ద్వారా ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

(మొదటి తరువాయి)

కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాభై వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు.

## నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

(మొదటి తరువాయి)

మూడు రకాల రాష్ట్రాలు నిర్ణయిస్తాయి. వీటిని రెడ్, బ్లూ, స్వింగ్ స్టేట్స్ అంటారు. 1980 నుంచి రిపబ్లికన్స్ విజయం సాధిస్తున్న వాటిని రెడ్ స్టేట్స్ అంటారు. అలాగే 1992 నుంచి డెమోక్రాట్లకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాలను బ్లూ స్టేట్స్ అంటారు. ఇక స్వింగ్ స్టేట్స్ లో రెండు పార్టీల మధ్య గెలుపోటమలు దోబూచులాడుతాయని భావిస్తారు. ఈసారి ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలువనున్నారు. ఎందుకంటే పోటీ చాలా తీవ్రంగా ఉన్నది. రాయిటర్స్, ఐపిఎస్ఓఎస్ పోల్ గత వారం అక్టోబర్ 29న ప్రచురించిన దాని ప్రకారం కమలా హారిస్ కే ఆధిక్యత ఉంది. సింగిల్ పర్సంటేజ్ ఆధిక్యతతో డెమోక్రట్లు ఉన్నారు. డెమోక్రాట్లు 44 శాతం, రిపబ్లికన్లు 43 శాతం మేరకు ఓట్లు పొందనున్నారని అంచనా. ఓ సర్వే ప్రకారం స్వింగ్ స్టేట్స్ అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ లలో రిపబ్లికన్ నామినికే మొగ్గ ఉంది. అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజాగా తన అంచనాలను వెల్లడించారు. ట్రంప్-హారిస్‌ల మధ్య హోరాహోరీ పోరు తప్పదన్నారు. అయితే కొంచెం మొగ్గ మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు. ఈమేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. సిల్వర్ మోడల్ అంచనాల ప్రకారం ట్రంప్‌నకు ఎలక్టోరల్ కాలేజ్‌లో 51.5 శాతం ఓట్లు లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. హారిస్ వైపు 48.1శాతం మంది మొగ్గ చూపుతున్నారన్నారు. ఈసందర్భంగా నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. న్యూయార్క్ టైమ్స్ స్వింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. అలానే మార్నింగ్ కన్సల్టెంట్‌వి ట్రంప్‌నకు మంచిగానే ఉన్నా.. అమోఘంగా లేవు. ఇది పూర్తిగా హోరాహోరీ పోరే అని విశ్లేషించారు. రిపబ్లికన్లకు పట్టున్న అయోవాలో ట్రంప్ వెనుకంజలో ఉన్నారంటూ సె÷-జలెర్ సర్వే శనివారం ప్రకటించడాన్ని నేట్ సిల్వర్ ప్రస్తావించారు. ఆ ఒక్క రాష్ట్రంతో అధ్యక్ష పదవి వచ్చే అవకాశం లేదన్నారు. ఆదివారం ఉదయం వరకు సిల్వర్ తాను చేపట్టిన నేషనల్ పోలింగ్ యావరేజ్‌ను విడుదల చేశారు. దీనిలో దేశవ్యాప్తంగా చూసుకొంటే హారిస్‌కు 48.5శాతం ఓట్లు రాగా.. ట్రంప్‌నకు 47.6శాతం ఓట్లు లభించాయి. కానీ, స్వింగ్‌స్టేట్స్ అయిన నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, నెవడా, జార్జియా, అరిజోనాల్లో ట్రంప్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఏడాదికి ఇక మిగిలింది 35 రోజులే

(మొదటి తరువాయి)

అయ్యిందని హెచ్చరించారు. ఇప్పటి వరకు 330 రోజులు ముగిశాయని, ఏడాది నిండడానికి ఇంకా 35 రోజులే మిగిలిందన్నారు. కాంగ్రెస్ హామీలపై ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పిన హామీలన్నీ బూడిదలో పోసిన పన్నీరుగానే మిగిలాయని, చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలయ్యాయని మండిపడ్డారు. ఏడాది కాలమంతా అటెన్షన్ డైవర్షన్‌తో మూసీ సర్కార్ పబ్బం గడిపిందని విమర్శించారు. ఈ ప్రజా పాలనలో ధర్నాలు, రాస్తారోకోలు తప్ప చెప్పుకోవడానికి ఏమున్నదని ప్రశ్నించారు. వంద రోజుల్లో నెరవేరుతుంది ప్రతి గారంటీ' అని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. మూడు వందల ముప్పై రోజులు ముగిసింది, ఏడాది నిండడానికి 35 రోజులే మిగిలింది! ఏడాదికి 35 రోజులు మాత్రమే మిగిలింది-2 లక్షల జాబ్ లు ఎక్కడ అంటున్నారు నిరుద్యోగులు. ఎకరాకు రూ.15000 రైతు భరోసా ఏమైంది అంటున్నారు రైతన్నలు. పెంచిన రూ.4,000 పెన్షన్ ఎక్కడంటున్నారు అవ్వ తాతలు, నెల నెల ఇస్తామన్న రూ.2500 ఎక్కడబోయాయి అంటున్నారు అడబిడ్డలు. చి ఇస్తామన్న రూ.6,000 పెన్షన్ ఎక్కడని నిలదీస్తున్నారు దివ్యంగా అన్నలు,అక్కలు. ఉద్యోగులు మా పీఆర్సీ ఎక్కడ, మా డీఏలు ఎక్కడని సమ్మెలకు సై అంటున్నారు. కౌలు రైతులు రూ.15000 ఎక్కడ, రైతు కూలీలు రూ.12000 ఎక్కడ అంటున్నారు. తులం బంగారం ఎక్కడా అంటున్నారు మా బంగారు తల్లులు. చెప్పిన హామీలన్నీ బూడిదలో పన్నీరయ్యే ? చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలాయే. ఏముంది ఈ ప్రజా పాలనలో గర్వకారణం ధర్నాలు,రాస్తారోకోలు తప్ప?జవాబు చెప్తావా ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ?' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## 8న యాదాద్రిలో సీఎం రేవంత్ పూజలు

(మొదటి తరువాయి)

శంకుస్థాపన చేయనున్నారు. మూసీ కోసం పాదయాత్రచేస్తానన్న సిఎం రేవంత్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని రైతులు, ప్రజలను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకోనున్నారు. సీఎం పర్యటన క్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అటు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. ఆయనతో ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు చర్చించారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

(మొదటి తరువాయి)

మరణించారు.మరో 19 మంది గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సహా పలువురు నేతలు సంతాపం తెలిపారు. మరోవైపు.. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఢిల్లీలో తన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని సంఘటనా స్థలానికి బయలుదేరారు. బాధితులకు ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు మెజిస్ట్రేట్ విచారణకు కూడా ఆదేశించారు. ఈ ప్రమాద ఘటనపై పౌరీ, రాంనగర్‌లోని ఏఆర్‌టీఓలను వెంటనే సస్పెండ్ చేశారు. గర్వాల్ ప్రాంతంలోని నౌరీ నుంచి కుమావోన్‌లోని రామ్‌నగర్‌కు బస్సు వెళుతున్నట్లు సమాచారం. ర్వాల్ మోటార్ ఓనర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న బస్సు ఉదయం 8 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. రామ్‌నగర్‌కు కేవలం 35 కిలోమీటర్ల దగ్గర్లో అల్మోరాలోని మార్చులా ప్రాంతంలో 650 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటన ఎందుకు, ఎలా జరిగింది అనేది విచారణలో తేలాల్సి ఉంది. ప్రాథమిక కారణం ఓవర్‌లోడింగ్ అని అంటున్నారు. బస్సులో 43 మంది ప్రయాణీకులకు సీట్లు ఉండగా.. అందులో 55 మంది ఉన్నారు. ఇరుకైన మలుపు దగ్గర డ్రైవర్ బస్సును అదుపు చేయలేక కాలువలో పడిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఘటనాస్థలంలోని దృశ్యాలు చూస్తే ప్రమాద తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించినట్లు జిల్లా మేజిస్ట్రేట్ అలోక్ కుమార్ పాండే తెలిపారు. ఘటనా స్థలంలో కొంతమంది చనిపోగా.. మరికొంత మందిని ఆసుపత్రికి రలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.

## మహారాష్ట్రల మొదలైన ఎన్నికల వేడి

(మొదటి తరువాయి)

ప్రకటించిన విషయం తెలిసిందే. తన పార్టీ తరఫున ఏడుగురు అభ్యర్థులను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అదేవిధంగా మరో ఆరు నియోజకవర్గాల్లో అధికార పార్టీ కూటమి అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మరో 2 నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, గంటల వ్యవధిలోనే యూటర్న్ తీసుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలిగారు. 'ఒకే కులం బలంతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం అసాధ్యం. మనం రాజకీయాల్లోకి కొత్త. అభ్యర్థిని నిలబెట్టి ఓడిపోతే ఆ కులానికి అవమానం. అందుకే మరాఠా అభ్యర్థులందరినీ అభ్యర్థిస్తున్నాను.. తమ నామినేషన్లను ఉపసంహరించుకోండి' అని అన్నారు. మరాఠాలకు న్యాయం చేయని వారిపై మాత్రమే పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కాగా, విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతంగా సాగిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనలకు సామాజిక కార్యకర్త అయిన మనోజ్ జరాంగే నేతృత్వం వహించారు. గతేడాది నుంచి ఏకంగా ఆరుసార్లు నిరాహార దీక్షకు దిగారు. అప్పటి నుంచి ఆయన పేరు నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఈ దీక్షతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనతో చర్చలు కూడా జరిపింది. జరాంగే ఉద్యమం కారణంగా ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'మహాయుతి' కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీంతో తాజా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన మద్దతు కోసం వివిధ పార్టీలు క్యూ కట్టాయి. ఈ క్రమంలో ఆయన అనూహ్య నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించనుండగా.. 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

# మంత్రి నిమ్మలను కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ



**కర్నూలు, నవంబర్ 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని సోమవారం కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కర్నూలు ప్రభుత్వ అతిథిగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, ఎస్పీ బిందు మాధవ్ మంత్రి నిమ్మలకు పూల మొక్కను అందజేసి, జిల్లా పరిస్థితులపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, డీఎస్పీ జె. బాబు ప్రసాద్ పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**బేతంచెర్ల, నవంబర్ 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బేతంచెర్ల సీఐ వెంకటేశ్వర రావు మరియు ఎస్ఐ రమేష్ ఆదివారం మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న రౌడీ షీటర్లకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. సీఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ, గ్రామాలలో లేదా పట్టణంలో ఎటువంటి అల్లర్లు, అసాంఘిక చర్యలు, చట్ట వ్యతిరేక చర్యలు, ఘర్షణలు జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలివ్వాలని లబ్ధిదారుల ఆందోళన



**కల్వకుర్తి , నవంబర్ 4(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి తాసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం లబ్ధిదారుల పోరాట సంఘం నాయకులు ఆంజనేయులు, నర్సింహ మాట్లాడుతూ.. కల్వకుర్తి పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి నాలుగేండ్లు అవుతున్నదని, లక్కీడిప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి కూడా 18 నెలలు గడుస్తున్నదన్నారు. నాలుగు నెలల కిందట అడిగితే విద్యుత్, తాగునీరు వంటి సదుపాయాలు లేవన్నారని, దీపావళి పండుగలోగా పట్టాలిస్తారనుకుంటే ఇవ్వకపోవడంతో ఆందోళన చేపట్టామన్నారు. వేలకు వేలు అద్దెలు కట్టలేక సతమతమవుతున్నామని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకు కేటాయించిన ఇండ్లకు పట్టాలిస్తే విద్యుత్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకుంటామన్నారు. అనంతరం తాసీల్దార్ ఇబ్రహీంకు వినతిపత్రాన్ని అందజేశారు. వారంలోగా పట్టాలిస్తామని తాసీల్దార్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెద్దకడబూరులో పైప్లైన్ లీకేజీతో రోడ్డు బురదమయం



**పెద్దకడబూరు, నవంబర్ 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దకడబూరు మండలంలోని ప్రధాన రహదారిలో నీరు నిల్వ ఉండడం వలన వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన రహదారి వెంబడి ఉన్న తాగునీటి పైప్లైన్ లీకేజీతో రోడ్డు చిత్తడి చిత్తడిగా మారిపోతోంది. తాగునీరు సరఫరా చేసినప్పుడల్లా రోడ్డు బురదమయంగా అవుతుండటంతో, గ్రామపంచాయతీ వారు పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు ఈ సమస్యను తెలుపుతామని, వారు స్పందించకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్



చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సబితా ఇంద్రారెడ్డి, జైపాల్ యాదవ్, దశరథ్ నాయక్

**– మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**కడ్తాల్, నవంబర్ 4,(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయిచంద్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కొనియాడారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నాలుగో వార్షికోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సబితా ఇంద్రారెడ్డి, జైపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్ రెడ్డి, రజిని సాయిచంద్, ఉప్పల వెంకటేష్ హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ముందుగా రాధాకృష్ణ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడ్తాల్ మండలంలో దశరథ్ నాయక్ అందిస్తున్న సేవలు అభినందనీయమని, అనాధ పిల్లల పెళ్లిళ్లకు ట్రస్ట్ ద్వారా రూ. 1లక్ష 10వేల 116అందించడంతో పాటు తులం బంగారం అందిస్తామని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ ప్రకటించడంతో సబితా ఇంద్రారెడ్డి, జైపాల్ యాదవ్ అభినందించారు. అదే విదంగా మండలంలోని పలు గ్రామాల బాధితులకు ట్రస్ట్ ద్వారా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, సింగల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కంబల పరమేష్, మాజీ జడ్పిటీసిలు విజిత రెడ్డి, అనురాధ పత్య నాయక్, రాధాకృష్ణ ట్రస్ట్ చైర్మన్ సతీమణి జర్పుల శారద, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచి లక్ష్మీ నర్సింహారెడ్డి, మాదారం మాజీ సర్పంచ్లు భారతమ్మ నరసింహ గౌడ్, సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్, మంజుల చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచి రామకృష్ణ, నాయకులు జోగు వీరయ్య, శంకర్ నాయక్, సూర్య ప్రకాష్ రావు, సీల్. శ్రీనివాస్ యాదవ్, గౌని లాలయ్య గౌడ్, అర్జున్ రావు, విజయ్ గౌడ్, మంగళపల్లి నర్సింహా, పుట్ట రాంరెడ్డి, బిక్య నాయక్, వివిధ మండల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతన్న నడ్డివిరిచి గాల్లో విహరిస్తున్న మోసకారి కాంగ్రెస్





**ఆమనగల్లు, నవంబర్ 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలో మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి మార్కెట్ యార్డు ఆవరణలో వరి పంటకు, పత్తికి మద్దతు ధర ఇవ్వాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ధాన్యం కొంటే 500 బోనస్ – అసలు కొనకుంటే అంతా భోగస్. రుణమాఫీ లేదు – రైతు బంధు లేదు – రైతు భీమా లేదు – చివరకు పంట కొనుగోళ్లు లేవు. అసలేమీ లేవు ఈ అసమర్థపు సన్నాసి పాలనలో," అని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు మర్చిపోయి తెలంగాణ ప్రజలను మభ్యపెడుతుందని అనురాధ పత్య నాయక్ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మాడుగుల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లాలయ్య గౌడ్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్, యూత్ వింగ్ అధ్యక్షుడు దేరంగుల వెంకటేష్, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్, గణేష్, మద్దూరి ఆనంద్, మహేష్ నేత, గణేష్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటి జిందాషా కమిటీ సమావేశం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: కుత్బుల్లాపూర్ 128 చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి కాలనీలో, హజరత్ జిందా షా మాదర్ దర్గా వద్ద నిర్వహించబోయే ఉర్సు ఉత్సవాలకు హెచ్ఎంటి జిందాషా కమిటీ వారు ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, హజరత్ జిందాషా మాదర్ దర్గా సలహాదారులు కె.యం.ప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, కమిటీ వారికి పలు సలహాలు, సూచనలు చేసి, తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హజరత్ జిందాషా మాదర్ కమిటీ అధ్యక్షులు ఖాదర్, దర్గా ముత్వల్లి ఎస్ కె.బాబుమియా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, మాజీ వార్డ్ మెంబర్ పాష, ఎండి.నిజాం, ఎండి.షాకీర్, వాజీద్, ముంతాజ్, సయ్యద్ ఫిరోజ్, జావీద్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాల ఏర్పాటే మా ప్రాధాన్యం

**– బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 04 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ ప్రకటించారు. ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ ప్రతినిధులు శంభీపూర్ కృష్ణను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, పరిష్కారానికి సూచనలు చేశారు. శంభీపూర్ కృష్ణ సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు దుండిగల్ గ్రామం నుంచి వచ్చిన డబల్ బెడ్రూం నివాసులు, తమ కాలనీలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ వేతనాల పెంపు కోరుతూ వెల్దండలో వివోఏల ధర్నా:





**వెల్దండ, నవంబర్ 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల మహిళా సమైక్య కార్యాలయం ముందు మండలంలోని వివిధ గ్రామ సంఘాలలో పనిచేస్తున్న వివోఏలు ధర్నా నిర్వహించారు. ఏపిఎం రాములు కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు వివోఏలు జీతాలు పెంచి గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం 8 వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని, ప్రస్తుతం గ్రామ సంఘాల నుండి 3 వేల గౌరవ వేతనం ఇవ్వడం లేదని, అదనంగా పెండింగ్లో ఉన్న శ్రీనిధి ఇన్సెంటివ్స్ విడుదల చేయాలని, గ్రేడింగ్ పద్ధతిని తీసివేసి ప్రతిమాసం జీతాలు ఇవ్వాలని, 20 వేల వేతనం, 20 లక్షల భీమా కల్పించాలని, గ్రామ సంఘాలకు లాప్‌టాప్ మరియు నెట్ సౌకర్యం అందజేయాలని డిమాండ్ చేశారు. ఇవి సాధించకపోతే ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రశేఖర్, మణిపాల్, మండల కార్యదర్శి వసంత, జహీదా, జ్యోతి, సత్యవతి, సునీత ధనింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మాజీ సర్పంచ్



**వెల్దండ, నవంబర్ 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామం మరియు పెద్దాపూర్ బీటీ రోడ్డుపై ఉన్న కంప చెట్లను మాజీ సర్పంచ్ ఎం. శేఖర్ తన సొంత డబ్బులతో సోమవారం జెసిబి తో తొలగించారు. మాజీ సర్పంచ్ శేఖర్ సౌహృదయంతో గ్రామానికి ఏదో చేయాలని తపనతో బీటీ రోడ్డుపై ఉన్న చెట్లను తొలగించారు. ఈ చెట్లు రవాణా సౌకర్యానికి ఇబ్బందిగా మారిన నేపథ్యంలో, ఈ చర్య గ్రామ ప్రజలకు ఎంతో ఉపశమనంగా మారింది. ఈ సందర్భంగా, ఎం. శేఖర్ మాట్లాడుతూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ ముళ్ల చెట్ల తొలగింపు పైన పెద్దాపూర్, కుప్పగండ్ల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సర్పంచ్ శేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దశరథం, శ్రీనివాస్ యాదవ్, లక్ష్మయ్య, పెద్ద మల్లేష్, చంద్రయ్య, ఆంజనేయులు, గోరేటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి దీపోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత సొంటిరెడ్డి పున్నా రెడ్డి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 04 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కార్తీక మాసం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్‌లో కోటి దీపోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నేత సొంటిరెడ్డి పున్నా రెడ్డి పాల్గొన్నారు. నవంబర్ 2 నుండి 6వ తేదీ వరకు జరగనున్న ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మహాశివుని ఆశీర్వాదాలు పొందాలని పున్నా రెడ్డి పిలుపునిచ్చారు. దీపోత్సవం విజయవంతంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి

-కాసం ఫ్యాషన్ షో రూం ప్రారంభోత్సవములో యాంకర్ అనసూయ తో ముచ్చటించిన మాజీ మంత్రి



**వనపర్తి నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి జిల్లా కేంద్రములో నూతనంగా ప్రారంభించిన కాసమ్ ఫ్యాషన్ షో రూం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. అక్కడ వచ్చిన సెలబ్రిటీ టీవీ యాంకర్ అనసూయతో కాసేపాయన మాట్లాడారు అనంతరం అక్కడ పనిచేస్తున్న స్టాఫ్ ను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులు నిరంజన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. తర్వాత ఆయన ప్రముఖ న్యాయవాది భూజాలవేంకటేశ్వర రెడ్డి నూతన గృహ ప్రవేశంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కరుణాకర్ రెడ్డి నూతన గృహప్రవేశం వేడుకలకు హాజరైనారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి,కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,బండారు.కృష్ణ, స్టార్ రైమ్ గులాం ఖాదర్ ఖాన్,మాధవ్ రెడ్డి,నరేష్,హేమంత్ ముదిరాజ్ సూర్యవంశం గిరి చిట్యాల.రాము, జోహేబ్బ్ హుస్సేన్, ఇమ్రాన్ సయ్యద్ జమీల్ ఫజల్, A.K .పాషా, ఆరీఫ్,మోహన్ యాదవ్, క్రాంతి తదితరులు ఉన్నారు.

# యాచారం వద్ద రోడ్డు ప్రమాదం

**- 15 మందికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

**యాచారం, 4, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యాచారం పోలీస్ స్టేషన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం రాత్రి అతివేగంగా వచ్చిన కార్ ఆపి ఉన్న ఆటోను ఢీకొట్టడంతో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు.ఓ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. ప్రమాద సమయంలో ఆటోలో ఎక్కువమంది ప్రయాణిస్తుండగా, కారు వేగంగా ఢీకొట్టడంతో వారంతా గాయపడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ఏపి కార్మిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణి ప్రసన్నకు తప్పిన ప్రమాదం



**సూర్యాపేట, నవంబర్ 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సూర్యాపేట జిల్లాలోని మునగాల మండలం ఆకుపాముల వద్ద ఏపి కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసన్న ప్రయాణిస్తున్న కారు ప్రమాదం నుంచి తప్పించుకుంది. కారు ఓవర్ టేక్ చేయబోయి పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. ఆ ఘటనలో వాణి ప్రసన్న సురక్షితంగా బయటపడ్డారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన నిరుపేద విద్యార్థిని సన్మానించిన ఎస్సై




**ఆమనగల్లు,4, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మేడిగడ్డ తండాకు చెందిన నిరుపేద కుటుంబ విద్యార్థి వడ్త్యావత్ విఖిల్ ఎంబీబీఎస్ సీటు సాధించి కీర్తి ప్రతిష్ఠలను పొందాడు. హయత్‌నగర్ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విఖిల్ తన కృషితో మెడికల్ సీటు సాధించాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఆమనగల్లు ఎస్సై బి. వెంకటేష్, పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేకంగా అతన్ని సన్మానించి అభినందనలు తెలిపారు.
నిరుపేద కుటుంబంలో పెరిగినప్పటికీ కష్టాలను అధిగమించి మెడికల్‌లో సీటు సాధించడం చాలా గొప్ప విషయమని ఎస్సై వెంకటేష్ అభినందనలు తెలిపారు.

# గాజులరామారం సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వినతి




**కుత్బుల్లాపూర్,4, నవంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని ఎన్టీఆర్ నగర్‌లో నెలకొన్న పలు సమస్యలపై ఈరోజు ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డిని కలుసుకుని వినతి పత్రం అందజేశారు పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంత రెడ్డి పున్నారెడ్డి. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో రిప్రజెంటేషన్ ఇచ్చినట్లు పున్నారెడ్డి తెలిపారు.

# ఆలేరు శ రాజిపేటలలో సీసీఐ కేంద్రాలు ప్రారంభించిన ఐనాల చైతన్య రెడ్డి



**(నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని శారాజిపేట గ్రామంలో మరియు ఆలేరులో సీసీఐ కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, డైరెక్టర్లు మరియు అధికారులు మరియు రైతులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది.

# బీసీలు తస్మాత్ జాగ్రత్త.



**- కుల గణనలో జిమ్మిక్కులు ఉంటాయి,బీసీలు గమనించాలి...**

**హైదరాబాద్, నవంబర్ 4, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అతి త్వరలో ప్రారంభం కానున్న బీసీ కుల గణనలో బీసీలంతా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ బీసీ సాధికార సంస్థ హెచ్చరించింది. కులగనలలో ఏమాత్రం ఏమరపాటున ఉన్న బీసీలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని తెలంగాణ సాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి జల్లెపల్లి వెంకటేశ్వరరావు (జేవియర్) హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సాధికారిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు (జేవిఆర్) అధ్యక్షతన అధ్యక్షులు మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ ముఖ్య అతిథిగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. జేవీఆర్ మాట్లాడుతూ గతం లో బీఆర్ఎస్ జన గణన చేసి తప్పుడు లెక్కలు చెబుతూ పబ్బం గడిపిందని, బీసీ ల ఆగ్రహానికి గురయింది కాబట్టే ఆ పార్టీ ఓటమి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కామారెడ్డి సభలో 42% రిజర్వేషన్ ను ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. కాబట్టి రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు మోసం చేసి, తప్పుడు లెక్కలు చెబుతూ పబ్బం గడపాలని చూస్తే బీసీలు మోసపోవడానికి సిద్ధంగా లేరని జేవియర్ హెచ్చరించారు. కులగననలో భాగంగా అధికారులు మన పేర్లను నమోదు చేసుకున్నప్పుడు మన బీసీ కులాల వారు పేరు పక్కన గౌడ్, యాదవ్, మున్నూరు కాపు, ముదిరాజ్ తదితర ఏ కులం వారు అయితే ఆ కులం పేరు తప్పనిసరి అని, లేని పక్షంలో ఒకే కులం వారు ప్రాంతాల పరంగా, వివిధ రకాల పేర్లతో పిలుస్తారు కావున, అగ్రకులాలకు ఆధిపత్యం లభించే అవకాశం ఉన్నదని, బీసీలు మోసపోయే అవకాశం ఉంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని జెవిఆర్ హెచ్చరించారు. బీసీలు ముఖ్యంగా మున్నూరు కాపులు తమ పేర్ల పక్కన రావు, రెడ్డి పదాలను వాడకూడదని ఆయన సూచించారు. ఆ విధంగా పదాలను వాడితే బీసీలను తీసుకుపోయి ఓసీలలో కలిపే అవకాశం ఉందని, తద్వారా బీసీల సంఖ్య తగ్గిపోయి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు దారుణంగా నష్టపోయే అవకాశం ఉందని జెవిఆర్ హెచ్చరించారు. మున్నూరుకాపులు వివిధ జిల్లాలలో రకరకాలుగా పిలవబడుతున్నారని, దాంతో మున్నూరు కాపులను ఇతర కులాలకు బదలాయించి రాజకీయంగా అనుగదొక్కే కుట్ర జరగనున్నదని జెవిఆర్ హెచ్చరించారు. ముదిరాజులు, గౌడ్ ల మాదిరిగా మున్నూరు కాపులు కూడా తమ పేర్ల పక్కన మున్నూరు కాపులు గా పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. బీసీలు కులాల పేర్లను, పేర్ల పక్కన వాడటం వల్ల ఇతర బీసీలకు అవగాహన లభిస్తుందని ఆయన వివరించారు. తద్వారా అతి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా పోటీ చేసే అవకాశం లభిస్తుందని జేవియర్ వివరించారు. బీసీలు పద్ధతి మార్చుకోకపోతే సమీప భవిష్యత్తులో కూడా రాజకీయ మనుగడ సాధించలేరని ఆయన హితబోధ పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి మహేందర్ పటేల్, ఈసంపల్లి వెంకన్న పటేల్, వాసు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో కార్మికుల సమస్యలపై చర్చలు

- మార్కెట్ కమిటీ చైర్మన్ సమక్షంలో కార్మికుల సమస్యలు పరిష్కారం
-దీర్ఘకాలిక సమస్యపై వనపర్తి మార్కెట్ చైర్మన్ దృష్టి



వనపర్తి నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): వనపర్తి వ్యవసాయ మార్కెట్ లో సుదీర్ఘకాలం ఎన్నో సంవత్సరాల నుంచి చాటకూలి, మహిళల సమస్య పరిష్కారం కొరకు సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యులు చర్చలు జరిపారు.మార్కెట్ యార్డులో వ్యాపారులతో హమాలీలతో చాటకూలి మహిళా కార్మికులతో దడవాలతో చర్చలు జరిపి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఒక నిర్ణయానికి వచ్చినట్టు మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు.గత ప్రభుత్వా నిర్లక్ష్యం వల్ల ఎన్నో సంవత్సరాల నుండి ఉన్నటువంటి సమస్యను పరిష్కారం కొరకు పూర్తిస్థాయిలో సమీక్షను ఏర్పాటు చేసి దుమ్ము, దూళి, కాయ కష్టం తో కార్మికులు అనుభవిస్తున్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు మార్కెట్ కమిటీ ఎల్లవేళల కోసి చేస్తుందని ఆయన సందర్భంగా అన్నారు.అంతేకాక మార్కెట్ కు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతోపాటు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ఇతర అనేక సమస్యలను రైతులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు మార్కెట్ కమిటీ తగిన న్యాయం చేసే విధంగా పని చేస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికుల సమస్యలతో పాటు ఇతర సమస్యలు కొంతవరకు పరిష్కారం దిశగా ఉందని త్వరలోనే మరొకసారి చర్చలలో పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం పూర్తిస్థాయిలో పరిష్కారం కావడానికి కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు.కార్మికులతో జరిపిన చర్చలలో మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు వ్యాపారస్తులు అన్ని సంఘాల కార్మికులు మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నట్లు చైర్మన్ తెలిపారు. మొత్తంమీద వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బండారు శ్రీనివాస్ గౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యులు నిరంతరం మార్కెట్ యార్డ్ లో రైతు సమస్యలతో పాటు కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు నిషితంగా పరిశీలిస్తూ ఎలాంటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్త తీసుకుంటున్నారని, దీనివల్ల వివిధ గ్రామాల నుంచి వస్తున్న రైతులకు మార్కెట్ యార్డులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం అభినందనీయమని వివిధ గ్రామాల రైతులు అంటున్నారు.

# బిజెపికి ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు

-బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురాం






వనపర్తి నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): సోమవారం సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురం అన్నారు. సోమవారం రోజుశంకర్ గంజ్ లక్ష్మీనరసింహస్వామి గుడి నుండి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలైంది వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురామ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఈ సభ్యత్వం తీసుకోవడం ద్వారా అన్ని వర్గాల వారికి తెలుస్తాయని అందువలన సభ్యత్వానికి ప్రజలు విశేష స్పందన ఉందని వారు అన్నారు. నరేంద్ర మోడీ చెప్పిన ప్రతి మాట బంగారు మాట, 18 కులాల వారికి లక్ష రూపాయల నుండి 3 లక్షల వరకు అతి తక్కువ వడ్డీతో ఇవ్వడం జరుగుతుంది. దేశంలో నరేంద్ర మోడీ 70 సంవత్సరాలు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ కార్డు 5 లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్యం అందించడానికి శ్రీకారం చుట్టడం జరిగిందిఅని,ప్రైవేట్ ఆస్పత్రిలో పేదవారికి ఉచిత వైద్యం లభిస్తుందిఅని, అందువలన మోడీకి ప్రజలు బ్రహ్మరథం పట్టడానికి సిద్ధంగా ఉన్నారుఅని. కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 10 నెలలలో పే ప్రజల విశ్వాసం కోల్పోయిందని,వారు ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలు నిలబట్టుకోలేక ప్రజలను ఎన్నో కష్టాలు పెడుతున్నారురని రైతుబంధు లేదు,గృహలక్ష్మి లేదు, పెళ్లయిన వారికి లక్ష రూపాయలు లేవు, తులంబంగారు లేదు, ఇవి ఏంటి ఇంకా చాలా అబద్ధపు మాటలు చెప్పడం జరిగిందిదని. నరేంద్ర మోడీప్రతి మాట పేదలఇంటికి వరమైది కాబట్టి సభ్యత్వానికి ప్రతి ఇంటిలోన వారు కుటుంబ సభ్యులతో సహా బిజెపిలో సభ్యత్వం చేసుకోవడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ,అలివేలమ్మ, పద్మమ్మ,నవీన్ చారి, రాయన్న సాగర్, రఘు, అరవిందు, చాణిక్య, జ్ఞానేశ్వర్, కవిత సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీరావుల గిరిధర్

-చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
-రౌడీ షీటర్లు,సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసుకోవాలి




వనపర్తి నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ను వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. స్టేషన్లో రికార్డ్స్ ను పరిసరాలను పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించి, పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి,ఏ ఏ ప్రాంతాలలో నేరాలు, ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ 2 వ ఎస్సై,బాలయ్య ను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులు,సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను,ఫైళ్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ,ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. విధుల పట్ల అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. వనపర్తి మండలంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు.సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు.

# వాహనదారులకు మధిర పోలీసువారి హెచ్చరిక

-త్రిబుల్ రైడింగ్,వన్ వేలో వాహనాన్ని నడపటం నేరం

(నీలగిరి ఎక్స్‌ప్రెస్): /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం మధిర

రోజు రోజుకి వాహనదారుల్లో వాహనాలు నడపడంలో విచ్చలవిడితనాన్ని చూపిస్తున్నారని మధిర ఎస్సై ఎన్.సంధ్య అన్నారు. ముఖ్యంగా యూత్ ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తూ వారి ప్రాణాల్ని పోగొట్టుకుంటున్నారని,ప్రాణం ఎంతో విలువైందని ఆ ప్రాణాన్ని కాపాడుకునే స్థితిలో ఉండాలని అన్నారు. నీ ప్రాణం పోతే నిన్ను కన్న తల్లిదండ్రులు ఎంతో బాధపడతారని వారికి గర్భశోకం మిగులుతుందని యువనస్తులను హెచ్చరించారు.



# కుటుంబ సర్వే కొరకు ఎన్యుమరేటర్లు సుశిక్షితులుగా ఉండాలి

–జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






వనపర్తి నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించడానికి ఎన్యుమరెటర్లు సుశిక్తులు కావడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసేందుకు ఎన్యుమరెటర్లుగా ఉపాధ్యాయులను నియమించడంతో సోమవారం మధ్యాహ్నం నుండి అన్ని మండలాలు మున్సిపాలిటీల్లో ఎన్యూమరెటర్లకు మాష్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సమావేశ మందిరం, మదనపూర్ మండలానికి సంబంధించిన రైతు వేదికలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వే చేయడంలో ఏ చిన్న అనుమానం లేకుండా పూర్తిస్థాయి శిక్షణ తీసుకోవడం చాలా ఆవశ్యకమని లేని పక్షంలో అనుమానంతో తప్పులు చేసే ప్రమాదం ఉంటుందన్నారు. అనుమానాలు ఏమున్నా నివృత్తి చేసుకోవాలని ఎన్యుమారేటర్లను సూచించారు. ఎన్యుమరెటర్లకు కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. సర్వే నమూనా ఫారాలు అందరికీ ఇవ్వడం జరిగిందని, వీటితో పాటు సర్వేకు అవసరమైన అన్ని మెటీరియల్ ఎన్యుమారెటర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. వాటిని పరిశీలించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ నుండి కేటాయించిన ఎన్యూమరెటర్ బ్లాక్ ఎక్కడుందో తెలుసుకొని కుటుంబ జాబితా తయారు చేసుకోవాలని, నవంబర్ 9 నుండి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించాలని సూచించారు. సర్వేలోని ప్రశ్నావళిలో స్టార్ గుర్తు ఉన్న ప్రతి ప్రశ్నకు సమాధానం కోడ్ రూపంలో నమోదు చేయాల్సి ఉంటుందని, అందువల్ల పుస్తకంలో ఇచ్చిన అన్ని కోడ్ లను జాగ్రత్తగా చూసుకొని అవగాహన చేసుకోవాలని సూచించారు సర్వే చేసిన నివేదికను ఏ రోజుకు ఆరోజు సంబంధిత పంచాయతీ సెక్రటరీలకు , మున్సిపల్ కమిషనర్ కు అప్పగించాలని, అదేరోజు ఆన్లైన్ లో డాట నమోదు చేసి రిపోర్టులను జాగ్రత్తగా భద్ర పరచేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతి ఎన్యూమరేటర్ కు తన బ్లాక్ పరిధి ఎక్కడి నుండి ఎక్కడ వరకు ఉందో స్పష్టంగా తెలుసుకోవాలని అందుకు పంచాయతీ సెక్రటరిలు, మున్సిపల్ వార్డు అధికారులు బాధ్యత తీసుకొని ఎన్యుమరెటర్లకు చూపించాలని ఆదేశించారు కొత్తకోట మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, మదనాపూర్ మండలం ప్రత్యేక అధికారి మల్లికార్జున్, తహసిల్దార్ అబ్రహం లింకన్ ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఉపాద్యాయులు, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

# నీద్రావస్థలో అవినీతి నిరోధక శాఖ

నాగర్ కర్నూల్, నవంబర్ 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) నాగర్ కర్నూల్ జిల్లాలో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారుల నిర్లక్ష్యం పేద ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏ పని కోసం వెళ్లినా అధికారుల దగ్గర "చెయ్యి తడపడం" తప్పనిసరి అయిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో ఏసీబీ ఉన్నప్పటికీ వారి పనితీరు మాత్రం ప్రజల అంచనాలను అందుకోవడంలో విఫలమైందని ప్రజలు అంటున్నారు. ఏదైనా అవకతవక జరిగినప్పుడు ఏసీబీ అధికారులు రెండు రోజులూ పరిశీలన చేసి మళ్ళీ నిద్రలోకి జారిపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు ఏసీబీ అధికారుల స్పందన లేకపోవడంతో తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఈ నిర్లక్ష్యపు తీరు కారణంగా కొందరు అవినీతి అధికారులు ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అంటున్నారు. ప్రజలు ఏసీబీ అధికారులను ఎప్పటికప్పుడు సమాచారంతో అప్రమత్తం చేసేందుకు కార్యాలయాల్లో ఫోన్ నంబర్లు వేయాలని, నెలకు కనీసం ఒకసారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ మున్సిపల్ ఆఫీస్‌లో జరిగిన అవకతవకలు, కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృథా చేసిన ఉదంతం ఈ నిర్లక్ష్యానికి నిదర్శనమని, ఎప్పటికైనా ఏసీబీ అధికారుల తీరు మారాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

- డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



కుత్బుల్లాపూర్, నవంబర్ 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్) ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన శ్రీ సాయి లక్ష్మి లే అవుట్ ప్రజలు, ఆల్విన్ ఎక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, వీర్ భగత్ సేవక్ అసోసియేషన్ సభ్యులు, ఈ రోజు డిప్యూటీ మేయర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా, వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మార్వాడీ సంఘ సభ్యులు.




# ఆపార్టీలకు వెళితేనే బాలీవుడ్‌లో ఛాన్సులు వస్తాయ్



సినిమాల్లోకి వచ్చి దాదాపు 20 యేండ్లు కావొస్తుండగా బాలీవుడ్ ఎంట్రీ ఎందుకు ఆలస్యమైందని ఎదురైన ఓ ప్రశ్నకు రెజీనా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ డియాలోబాగా వైరల్ అవుతున్నాయి. 2019లో ఏక్ లడ్కీ కో దేఖాతో ఐసా లగా' మూవీతో హిందీ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది రెజీనా. ఆ సమయంలో తనకు ఎదురైన ఘటనల గురించి ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. నార్త్ సినిమా పరిశ్రమకు, సౌత్ ఇండస్ట్రీకి మధ్య తేడాలను చెప్పుకొచ్చింది. సౌత్ నుంచి నార్త్‌కు వెళ్లి లాంగ్వేజ్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కారణంగా చాలామందికి సినిమా అవకాశాలు కోల్పోయారు. కానీ, బాలీవుడ్ నుంచి ఇక్కడకు వచ్చిన వాళ్లు ఎప్పుడూ ఆ ఇబ్బంది పడరు, ఇబ్బంది పెట్టరని పేర్కొంది. హిందీ సినిమాల్లో నటించాలని మనం నిర్ణయించుకున్నప్పుడు ముంబయిలోనే ఉండాలని, మీటింగ్స్ హాజరు కావాలని చెప్పారని.. ఈ విషయం తనకు నచ్చకపోయినా బాలీవుడ్‌లో అదే ముఖ్యమని అర్థమైందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆ మీటింగ్స్ ఏంటి, అవెలాంటి మీటింగ్స్, ఎవరెవరు వస్తారు, ఇంతకు ముందు ఎంతమంది వీటిల్లో పాల్గొన్నారనే చర్చ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో నడుస్తున్నది. ప్రస్తుతం రెజీనా వ్యాఖ్యలు నెట్టింట బాగా వైరల్‌గా మారాయి. ఇదిలాఉండగా ప్రస్తుతం రెజీనా హిందీ, తెలుగులో రూపొందుతున్న జాట్ సినిమాతో పాటు తమిళంలో అజిత్ విదాముయార్చి'తో పాటు 'ఫ్లాష్‌బ్యాక్' అనే సినిమాల్లో నటిస్తుండగా 'సెక్షన్ 108' అనే ఓ హిందీ చిత్రం కూడా చేస్తోంది.

# నిఖిల్ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' ట్రైలర్ రిలీజ్

టాలీవుడ్ యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సప్త సాగరాలు దాటి సినిమాతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న రుక్మిణి వసంత్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాకు స్వామిరారా దర్శకుడు సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తుండగా.. ఛత్రపతి, డార్లింగ్ లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ టాప్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ప్రొడక్షన్స్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ మూవీని నవంబర్ 08న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.ట్రైలర్ చూస్తుంటే.. ఈ సినిమాలో నిఖిల్ ఫార్మూల వన్ రేసర్‌గా కనిపించబోతున్నాడు. హైదారాబాద్‌లోని ఒక బస్తిలో ఉండే నిఖిల్ లండన్ వెళ్లి ఒక తెల్ల పిల్లను ప్రేమలో పడేసి లైఫ్‌లో సెటిల్ అయిపోదాం అనుకుంటాడు. అయితే దీనికోసమే లండన్ వెళ్లిన నిఖిల్‌కు అక్కడ ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ మూవీ స్టోరీ అని తెలుస్తుంది. ఓ లవ్ స్టోరీతో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా ఉండబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది..

# తగ్గేదెలే.. అదిరిన పుష్ప 2 ప్రమోషనల్ ప్లాన్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి వస్తోన్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ప్రమోషనల్ ప్లాన్ గట్టిగానే చేశారన్న వార్త అభిమానుల్లో జోష్ నింపుతోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం ఫస్ట్ ఈవెంట్‌ను బీహార్‌లోని పాట్నాలో నవంబర్ చివరలో ప్లాన్ చేశారట. ఆ తర్వాత హుబ్లీ, కోచి, చెన్నైలలో పలు మేజర్ ఈవెంట్స్‌ను ప్లాన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను ముంబైలో ఇదివరకెన్నడూ కనివినీ ఎరుగని రీతిలో భారీ జన సందోహం మధ్య నిర్వహించేందుకు రెడీ అవుతున్నారని ఫిలిం నగర్ సర్కిల్ సమాచారం. ప్రమోషన్స్ చివరి ఘట్టంలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల్లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌తోపాటు పలు ప్రమోషనల్ ఈవెంట్స్ ప్లాన్ చేసినట్టు టాక్. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.







# కర్రతో ఝూన్సీ పోరు.. అశోక్ గల్లా దేవకి నందన వాసుదేవ లుక్ వైరల్

టాలీవుడ్ యాక్టర్ అశోక్ గల్లా నటిస్తోన్న తాజా చిత్రం దేవకీ నందన వాసుదేవ. ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో సీనియర్ నటి ఝూన్సీ దేవకి పాత్రలో నటిస్తోంది. తాజాగా మేకర్స్ ఝూన్సీ లుక్ విడుదల చేస్తూ.. కౌంట్‌డౌన్ పోస్టర్ షేర్ చేశారు. ఝూన్సీ చేతిలో కర్ర పట్టుకొని పోరుకు బయలుదేరినట్టు కనిపిస్తున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఝూన్సీ తన కొడుకు కోసం ఫైట్ చేసే తల్లిగా కనిపించబోతున్నట్టు పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. ఝూన్సీ రోల్ సినిమాకే హైలెట్‌గా ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తున్నాడు డైరెక్టర్. ఈ మూవీని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ (ఎన్ఆర్ఐ) నిర్మిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు సమకూరుస్తున్నాడు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రం నవంబర్ 14న విడుదల కానుంది.




# మహా శివరాత్రికి వస్తున్న నితిన్ 'తమ్ముడు'

హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు టాలీవుడ్ హీరో నితిన . ఇప్పటికే భీష్మ లాంటి హిట్టు అందించిన దర్శకుడు వెంకీ కుడుములతో రాబిన్ హూడ్ సినిమా చేస్తున్న నితిన్ వకీల్ సాబ్ దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి 'తమ్ముడు' సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు–శిరీష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ సగానికి పైగా కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది.ఈ సినిమాను మహా శివరాత్రి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో ఊరి ప్రజలంతా తరుముతూ ఉంటే నితిన్ ఒక పాపని భుజాన ఎత్తుకుని పరిగెత్తడం చూడవచ్చు. ఈ సినిమాలో కాంతార ఫేం సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సమాచారం ఇక ఈ సినిమాతోనే తెలుగు సీనియర్ నటి లయరి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. లయ చివరిగా టాటా బిర్లా మధ్యలో లైలా అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ అయ్యింది. ఇక చాలా రోజుల తర్వాత నితిన్ సినిమాతో మళ్లీ తెలుగులో అడుగుపెట్టబోతుంది. ఈ చిత్రంలో నితిన్‌కు అక్కగా లయ నటించనున్నట్లు సమాచారం. కాంతార, విరూపాక్ష చిత్రాల సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నాడు.